❖ **నివారణ కోసం :** 1) విత్తిన 70-80 రోజుల తరువాత 100 గ్రా. కార్బరిల్ 20 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. (కాయతొలచు పురుగు నివారణ కోసం). 2) ఆకుపచ్చ తెగులు, ఆకుఎండు తెగులు నివారణ కోసం లీటరు నీటికి 1 గ్రా. కార్బండైజమ్ కలిపి విత్తిన 70-80 రోజుల తరువాత పిచికారీ చేయాలి.

❖ **పంట సేకరణ :** విత్తిన 90 రోజులకు మొదటిసారి, తరువాత 40-45 రోజుల వ్యవధిలో కోత తీసుకోవాలి. కాయలు పట్టిన 15 రోజులకు (పసుపు రంగు) కోయాలి. కోసిన ఆకులు మరియు కాయలు 7-10 రోజులు నీడలో ఆరబెట్టాలి.

❖ **దిగుబడి :** నీటిపారుదల క్రింద హెక్టారుకు సుమారు 2000 కిలోలు ఎండిన ఆకులు మరియు 750 కిలోల కాయల దిగుబడి వస్తుంది.

❖ **గమనిక :** నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ సరళి ఆర్థికాంశాలను ప్రభావితం చేస్తాయి.

❖ **ఉపయోగములు :** సునాముఖి ఆకులను విరోచనకారిగాను, మలబద్ధకం, రక్తమొలల నివారణలోను, చర్మ వ్యాధుల్లోనూ, ఆయుర్వేద మందులలోనూ ఉపయోగిస్తారు.

**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

6వ అంతస్థు, TSGLI బిల్డింగ్, తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు - 500 001.
ఫోన్ : +91 40 66364094, 24764096. website : www.tsmpb.in
E-mail : tsmapb@gmail.com

# సునాముఖి (సెన్నా) సాగు వివరములు

## (కాసియా అంగుష్టిఫోలియా)



| | | |
|---|---|---|
| సాధారణ నామము | : | సెన్నా |
| శాస్త్రీయ నామము | : | కాసియా అంగుష్టిఫోలియా |
| కుటుంబము | : | సీసాల్ పినేసి |
| ప్రాంతీయ నామము | : | సునాముఖి |
| వాణిజ్యనామము | : | తిరునెల్ వేలి సెన్నా |
| ఉపయోగపడు భాగములు | : | ఆకులు, లేత కాయలు |

**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

# సునాముఖి (సెన్నా

(కాసియా అంగుస్టిఫోలియా)

- **పరిచయము :** కాసియా అంగుస్టిఫోలియా అనే శాస్త్రియ నామం కలిగిన ఈ మొక్క సీసాల్పినేసి కుటుంబానికి చెందినది. సునాముఖి లేదా ఇండియన్ సెన్నాగా పిలువబడే ఈ మొక్క అటవీ ప్రాంతాల్లోనూ, బంజరు భూముల్లోనూ, సహజ సిద్ధంగా కలుపు మొక్కగా పెరుగుతుంది. సునాముఖి మొక్క ఏకవార్షిక గుల్మం. ఈ మొక్క సుమారు ఒక్క మీటరు ఎత్తు వరకు పెరుగుతుంది. ఆకులు బల్లెం ఆకారంలో ఉండి చివరన మొనదేలి ఉంటాయి. ఆకులు నూగుతో కప్పబడి జిగురుగా ఉంటాయి. పుష్పాలు పసుపు రంగులో ఉండి అనేక గుత్తులుగా వస్తాయి. ఫలాలు ఒక్కొక్కటి 5 నుచి 7 గింజలను కలిగి ఉంటాయి. విత్తనాలు ముదురు గోధుమ రంగులో ఉంటాయి.



- **వ్యాప్తి :** భారతదేశము, దక్షిణ అరేబియా, ఈజిప్ట్, యెమన్ దేశాల్లో విస్తరించి ఉంది. భారతదేశంలో కర్నాటకలోని బెంగుళూరు రాజస్తాన్‌లో జోధ్‌పూర్, గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతాలు, ఢిల్లీలోనూ, తమినాడు (తిన్నెవ్యాలీ, మధురై, రామనాధపురం) ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలోను దీనిని సాగు చేయడం జరుగుతుంది.

- **నేలలు :** ఎక్కువగా ఎర్రగరప నేలల్లో, రేగడి మరియు వరిసాగు చేసే బంక నేలల్లో కూడా సాగు చేస్తారు. ఉదజని సూచిక (pH ) 7 నుంచి 8.5 వరకు ఉండవచ్చును.

- **ఉష్ణోగ్రత :** 10 నుంచి 40$^{o}$ సెంటిగ్రేడ్

- **వర్షపాతము :** అతి వర్షపాత ప్రాంతాలు పనికిరావు. వెచ్చటి పొడిగావుండే వాతావరణం అనుకూలం. మిక్కిలి చలి వాతావరణం కూడా పనికిరాదు. దీనిని వర్షాధారంగా మరియు నీటి ఆధారం క్రింద సాగు చేయవచ్చును (విత్తన ఉత్పత్తికి).

- **పంటకాలము :** అక్టోబర్, నవంబర్ నెలల్లో విత్తుకోవచ్చు. (150 నుండి 180 రోజులు). నీటిపారుదల ఉంటే ఏకాలంలోనైనా నాటుకోవచ్చు. వర్షపాతం ఎక్కువగా ఉంటే విత్తనం, మొక్కలు కుళ్ళిపోతాయి. కనుక వర్షపు ఉధృతి తగ్గిన తరువాత (ఖరీఫ్‌లో ఆలస్యంగా) విత్తుకోవాలి. విత్తన ఉత్పత్తికి జూలై, ఆగష్టు, ఫిబ్రవరి,మార్చి నెలలు అనుకులం.

- **విత్తన మోతాదు :** ఎకరాకు 5-6 కిలోలు. కిలో విత్తనమునకు 2.5 నుండి 3.0 గ్రా థైరమ్ లేదా కాప్టాన్‌తో విత్తన శుద్ధి చేయాలి.

- **విత్తే దూరం :** బోదెలు 35 నుండి 45 సెం.మీ. ఎడంగా చేసి బోదెలకు ఒకవైపు 30 సెం.మీ. దూరంలో విత్తాలి. విత్తే ముందు 6 నుండి 8 గంటలు విత్తనాలు నానబెట్టాలి.

- **ఎరువులు :** హెక్టారుకు 15 నుంచి 25 టన్నుల పశువుల ఎరువు దుక్కిలో వేసుకోవాలి. మొక్కలు వచ్చిన తరువాత అధిక దిగుబడికోసం 50 కిలోల నత్రజని, 50కిలోల భాస్వరము, 50 కిలోల పొటాష్ అవసరాన్ని బట్టి వేసుకోవాల్సి ఉంటుంది. నాటిన 90-95 రోజులకు మరియు 120-125 రోజులకు ఒకసారి 20 కిలోల చొప్పన నత్రజని హెక్టారుకు వేయాలి (అనగా మొదటి మరియు రెండవ దఫా ఆకులు కోసిన తరువాత).

- **అంతర కృషి :** తొలి దశలో 6-7 రోజులకొకసారి తేలిక పాటిగా నీరివ్వాలి. తరువాత దశలో 15-20 రోజులకొకసారి తేలిక పాటిగా నీరివ్వాలి. మడుల్లో కలుపు లేకుండా చూడాలి.

- **సస్యరక్షణ :** నారుకుళ్ళు, నారుఎండు తెగులు, ఆకుపచ్చ, ఆకుఎండు మొదలగు తెగుళ్లు, చెదలు, గొంగళి పురుగులు మరియు